## పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని సిపిఐ నిరసన




సబ్‌స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు

**పుట్లూరు, జూలై 5 ప్రభాతవార్త**

పెంచిన విద్యుత్ చార్జీలను ప్రభుత్వం వెంటనే తగ్గించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో 15,485 కోట్ల భారం ప్రజలపై మోపిందన్నారు. అంతేకాకుండా గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి, స్మార్ట్ మీటర్లు ఏర్పాటు ఉపసంహరించుకోవాలి, ఆదానితో జరిగిన విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలన్నారు. గతంలో చంద్రబాబు ప్రతిపక్షంలో వుండగా విద్యుత్ ఛార్జీలు పెంపకాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని, స్మార్ట్ మీటర్లు ఏర్పాటును అడ్డుకోవాలని, అవసరమైతే పగలగొట్టాలని సూచించారన్నారు. ఆదానితో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత జగన్ ప్రభుత్వంలో ఆదానితో చేసుకున్న ఒప్పందాల రానున్న 25 సంవత్సరాలు దాదాపు లక్ష పదివేల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుందన్నారు. ఈ ఒప్పందాలపై కూటమి ప్రభుత్వం కనీసం సమీక్ష గాని, కనీస నోరు మెదపడం గాని చేయడం లేదన్నారు. ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు తగ్గించాలని సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దన్న, బాలు, బాలకొండయ్య, ధన, దేవరాజు, నారాయణ, రమేష్, దావీద్, శ్రీరాములు, సుబ్బు, తదితరులు పాల్గొన్నారు.

## ఓబులేసుకోనలో స్వాతినక్షత్రం పూజలు

**తాడిపత్రిరూరల్, జూలై 5 ప్రభాతవార్త**



మండలంలోని ఓబులేసుకోనలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రం స్వాతినక్షత్రాన్ని పురస్కరించుకుని ఉదయం అర్చకులు స్వామివారికి సుప్రభాతసేవ, నవకలశ స్నపన, తిరుమంజనసేవ, తోమాలసేవ, సహస్రనామార్చాన సేవ, మహా నివేదన శాత్తుమొరై, మహామంగళ హారతి, తీర్థప్రసాద వినియోగము, తదితర పూజా కార్య క్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలి

**-సిపిఐ ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా**



విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

**యాడికి, జూలై 5 ప్రభాతవార్త**

పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలని సిపిఐ రాష్ట్రసమితి పిలుపుమేరకు శనివారం యాడికి మండల కేంద్రంలోని పాత పోలీస్‌స్టేషన్ కూడలి నుండి ర్యాలీగా బయలుదేరి విద్యుత్ కార్యాలయం ఎదుట బైఠాయించి సిపిఐ నాయకులు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడుయాదవ్, మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్‌రఫీ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో 15.485 కోట్ల భారం ప్రజలపై మోపిందన్నారు. అంతేగాక గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించేందుకు మోడీ ప్రభుత్వ విధానాలను తీసుకొస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను మరచి విద్యుత్ చార్జీల భారాలను మోపటం ప్రజలను మోసగించడమే అన్నారు. అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో 4 సార్లు విద్యుత్ చార్జీల భారాలను వినియోగదారులపై మోపారన్నారు. గత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఆదానీతో చేసుకున్న ఒప్పందాల వల్ల రానున్న 25 ఏళ్లపాటు దాదాపు ఒక లక్షా పదివేల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుందన్నారు. ఈ ఒప్పందాలపై కూటమి ప్రభుత్వం కనీసం సమీక్షగాని, కనీసం నోరు మెదపడంగానీ చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఓబిరెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుల్లాయిరెడ్డి, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఆదినారాయణయాదవ్, సిపిఐ సీనియర్ నాయకులు ఎల్ఎన్‌టి నబిరసూల్, రమణయ్య, సిపిఎం మండల కార్యదర్శి బషీర్, సిపిఎం పట్టణ కార్యదర్శి మోహన్, సిపిఐ నాయకులు వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగనాథునికి పంచామృతాభిషేకాలు

**తాడిపత్రిరూరల్, జూలై 5 ప్రభాతవార్త**

తాడిపత్రి మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామికి శనివారం ఉదయం అర్చకులు సుబ్బారావు, రంగనాథశర్మ, ఇంద్రకుమార్ శర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

## నేడు ఆర్ట్స్ కాలేజీ లో బేస్ బాల్ జట్లు ఎంపిక

**అనంతపురం, జూలై 4 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం బేస్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ పురుషులు, స్త్రీలు జిల్లా జట్ల ఎంపికలు ఈనెల 6వ తేదీ (ఆదివారం) ఉదయం 10 గంటలకు ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ లో జరుగుతాయని ప్రెసిడెంట్, సెక్రెటరీలు ఒక ప్రకటనల తెలిపారు. కావున ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రంతో హాజరు కావాలని, ఇతర వివరాలకు సెక్రటరీ నవీన్ 9347217905, ప్రెసిడెంట్ 9959514129లను సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## నేడు చెట్టు పుస్తక పరిచయ సభ

**అనంతపురం వైద్యం జూలై 5 ప్రభాతవార్త**

ప్రముఖ ద్విభాషా కవి జూటూరు షరీఫ్ రచించిన చెట్టు పుస్తక పరిచయ సభ ఆదివారం స్థానిక ఉపాధ్యాయ భవన్ లో విరసం ఆధ్వర్యంలో జరగనుంది. ఈ కార్యక్రమానికి డా.రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి ,డాక్టర్ శాంతి నారాయణలు ముఖ్యఅతిథిలుగా హాజరై చెట్టు పుస్తక పరిచయాన్ని చేస్తారు కావున కళాభిమానులు రచయితలు ఈ కార్యక్రమానికి రచయితలు కవులు హాజరుకావాలని జూటూరు షరీఫ్ కోరారు.

## యాడికిలో సుపరిపాలనలో తొలి అడుగు

**యాడికి, జూలై 5 ప్రభాతవార్త**



పథకాల గురించి అడుగుతున్న ఎమ్మెల్యే జె.సి

కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి అయిన సందర్భంగా యాడికిలో శనివారం నిర్వహించిన సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కక్కటిగా పూర్తి చేసుకుంటూ మంచి పరిపాలనను ప్రజలకు అందించే క్రమంలో "ప్రజల వద్దకు ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుంటూ అలాగే స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రుద్రమనాయుడు, దేరంగుల నాగశేఖర్, త్రినాథ్‌రెడ్డి, మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 12వవార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



ప్రభుత్వ పథకాల కరపత్రాలను అందచేస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, జూలై 5 ప్రభాతవార్త**

పట్టణంలోని 12వవార్డులో శనివారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ మంచి పరిపాలన ప్రజలకు అందించే క్రమంలో ప్రజల వద్దకు ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 12వవార్డు సిపిఐ కాలనీలో తాడిపత్రి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ తలారి అరుణ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయా లేదా తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ గంగరాజు, బూత్‌ఇన్‌చార్జ్‌లు వెంకటేశ్వర్‌రెడ్డి. కుమార్. సుధాకర్. పవన్‌కుమార్. చలపతి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకోదండరామాలయంలో ప్రత్యేక పూజలు

**అమడగూరు, జూలై 5 ప్రభాతవార్త**



పూజల్లో పాల్గొన్న భక్తులు

ఆమడగూరు మండలం ఏ.కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామంలో వెలసిన శ్రీకోదండరామాలయంలో శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన శాతర్ల గేడి దమప్ప కుటుంబసభ్యులు స్వామివారికి నూతన వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అర్చకులు పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. హాజరైన భక్తులకు పంచామృతం, తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో శాతర్ల రవణమ్మ, శాతర్ల చందన, ప్రత్యూష, వర్షశ్రీ, గగన్, సాతర్ల అంజి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలు తగ్గించాలని సిపిఐ ధర్నా



విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ ట్రాన్స్‌కో ఏఇకి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

**తనకల్లు, జూలై 5 ప్రభాతవార్త**

విద్యుత్ చార్జీలు తగ్గించాలని సిపిఐ రాష్ట్ర పిలుపు మేరకు తనకల్లు మండల సబ్‌స్టేషన్ ముందు సిపిఐ నాయకులు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి.కదిరప్ప, మండల కార్యదర్శి రెడ్డప్ప మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు ప్రతిపక్షంలో వున్నప్పుడు స్మార్ట్ మీటర్లు తీసేయండి, ఛార్జీలు పెంచొద్దని ఉద్యమాలు చేసిన వారే ఇప్పుడు అధికారంలోకి వచ్చి, పేదలపై 15485 కోట్లు భారం మోపారన్నారు. గతంలో స్మార్ట్ మీటర్లు పగలగొట్టమన్నవారు, ఇప్పుడు అదే మీటర్ల ద్వారా, అదే సౌలభ్యం పేరుతో వసూలు చేస్తున్నారంటే ఇది ప్రజలను మోసం చేయడం కాదా అన్నారు. పెంచిన చార్జీలు వెంటనే తగ్గించాలని, ఆదానీ సోలార్ ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని, విద్యుత్‌ను అందరికీ సరసమైన ధరకు అందించాలి. పేద ప్రజల శ్రమ మీద, కార్మికుల రక్తం మీద దోచుకునే పాలసీలను మేము ఎప్పుడూ అంగీకరించమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రెడ్డప్ప, సహాయ కార్యదర్శులు చౌడప్ప, రవి, సిపిఐ నాయకులు రవీందర్‌నాయక్, రెడ్డప్ప, మురళి, నిరంజన్, నరసింహులు, గంగాధర, రవణమ్మ, రామయ్య, సుగుణమ్మ, నారాయణమ్మ, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## విలేకరిపై దాడి అమానవీయం మీడియా స్వేచ్ఛను కాపాడండి

**- పెనుకొండ ఘటనను ఖండించిన "జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ( జాప్ )"**

**అనంతపురం, జులై 4 :(ప్రభాతవార్త బ్యూరో)**



అంజయ్య

అనంతపురం జిల్లా పెనుకొండ పట్టణంలో శుక్రవారం నాడు ఒక పత్రిక విలేకరి అంజయ్య పై రాష్ట్ర మంత్రి సవిత వర్గీయులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ( జాప్ ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తపల్లి అనిల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పులివారి హరిప్రసాద్‌లు పేర్కొన్నారు. జర్నలిస్టులపై దాడి చేయడం ఈ మధ్య కాలంలో ఒక రివాజుగా మారిందని, ఇది సమాజ క్షేమానికి ఎంత మాత్రం మంచిది కాదన్నారు. పెనుకొండలో విధి నిర్వహణలో ఉన్న ఒక పత్రిక విలేకరిపై దాడిని తాము పత్రికా స్వేచ్ఛ పై దాడిగానే పరిగణిస్తున్నామన్నారు. విద్యార్థుల పరామర్శకు వేర్వేరుగా వెళ్లిన రాష్ట్ర మంత్రి సవితమ్మ, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ఇరువురు ఉండగానే విలేకరి పై దాడి చేయడం అమానుషమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం, వైసీపీ శ్రేణులు వారి రాజకీయాలు వారు చేసుకోవాలి కానీ... విధి నిర్వహణలో ఉన్న విలేకరులపై దాడులు చేసి, రాజకీయ పబ్బం గడుపుకోవాలని అనుకోవడం ఏమాత్రం సరికాదని అభిప్రాయపడ్డారు. సాక్షాత్తు రాష్ట్ర మంత్రి సవితమ్మ సమక్షంలోనే దాడి జరుగుతున్న అడ్డుకోకపోవడం శోచనీయమన్నారు. విలేఖరిపై దాడి ఘటనను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోండి

**కదిరి, జులై 5 ప్రభాతవార్త**



ఎమ్మెల్యేకు సమస్యను వివరిస్తున్న మహబూబ్ బాషా

అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌ను అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు హాజీ అత్తార్ మహబూబ్‌బాషా పేర్కొన్నారు. శనివారం మున్సిపాలిటీ లోని 29వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యేకు అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో అగ్రిగోల్డ్ సమస్యలపై మాట్లాడి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే కందికుంట హామీ ఇచ్చారు.

## ఘనంగా శ్యామ్‌ముఖర్జీ జయంతి వేడుకలు

**కదిరి, జులై 5 ప్రభాతవార్త**



విద్యార్థులకు పుస్తకాలను అందజేస్తున్న శరత్‌కుమార్‌రెడ్డి

మేరా యువభారత్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడకలను శనివారం పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి కిసాన్ మోర్చ ఆర్గానిక్ సెల్ రాష్ట్ర కన్వీనర్ చింత శరత్‌కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులే దేశ భవిష్యత్తు అని మీలో జ్ఞానం జాతిపై బాధ్యత, దేశ భక్తి ఉండాలన్నారు. అటువంటి విలువలకు ప్రతి రూపమే డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జీవితం అన్నారు. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో మేరా యువభారత్ జిల్లా కన్వీనర్ వెంకటేష్, వాసు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, యువ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు వద్దు

**ఓబుళదేవరచెరువు, జూలై 5, ప్రభాతవార్త**



ఆర్ఐకు వినతిపత్రం ఇస్తున్న సిపిఐ నాయకులు

వ్యవసాయ బోరు బావుల విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు అమర్చటాన్ని నిరసిస్తూ శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ శ్రీనివాసరెడ్డికి సిపిఐ మండల కార్యదర్శి చలపతి ఆధ్వర్యంలో నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా చలపతి మాట్లాడుతూ... ఇప్పటికే వ్యవసాయరంగం కుదేలు అయిందని, అసలే అంతంత మాత్రం సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్న రైతులపై స్మార్ట్ మీటర్లు బిగిస్తే మరింత భారం అవుతుందన్నారు. దీంతో రైతులపై పెనుభారం పడే ప్రమాదం ఉందన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేయగా అప్పటి ప్రతిపక్షంలోఉన్న టిడిపి వ్యతిరేకించిందన్నారు. తాము అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తామన్న మాటను విస్మరించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ఈ విధానానిక స్వస్తి పలికి రైతులకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూల శ్రీనివాసులు, రవికుమార్, దేవేంద్ర, రత్నాబాయి, సుధాకర్ పాల్గొన్నారు.

## ఈ నెల 15లోగా క్రాప్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించాలి

**- ఏపిజీవిబి మేనేజర్ ప్రహల్లాద్**

**ఓబుళదేవరచెరువు, జూలై 5, ప్రభాతవార్త**



బ్యాంక్ మేనేజర్ ప్రహల్లాద్

ఆంధ్రప్రగతి గ్రామీణ వికాస్ బ్యాంక్‌లో పంట రుణాలు పొంది, రీసర్వే జరిగిన భూములకు సంబంధించి ఆన్‌లైన్ 1బి రాలేదని, బీమా పరిహారం పొందాలంటే ఈనెల 15లోగా ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించాలని మేనేజర్ ప్రహల్లాద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో 1బీ రాని రైతులు ఇప్కోటోకియో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌లో ఈ నెల 15లోగా ప్రీమియం చెల్లించాలన్నారు. అనుకూల వాతావరణం, ఇరే ఇతర కారణాల వల్ల పంటలు దెబ్బతినడం వల్ల నష్టపోయిన రైతులకు ఈ బీమా పరిహారం అందుతుందన్నారు. వేరుశనగ పంట బీమా మొత్తం ఎకరానికి రూ 32000, రైతు వాటా ప్రీమియం ఎకరానికి రూ 640 చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలకు ఇప్కో ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి 9000140740 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

## అనంతపురం రూరల్ సబ్ రిజిస్ట్రార్ పోస్టుకు పోటీ




**అనంతపురం న్యూటౌన్, జూలై 5 ప్రభాతవార్త**

అనంతపురం రూరల్ సబ్ రిజిస్ట్రార్ పోస్టు ఖాళీ అయిన ఆరు రోజులకే ఆ పోస్టుకు తీవ్ర పోటీ నెలకొంది. అక్కడే పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్‌తో పాటు మరో ముగ్గురు సబ్ రిజిస్ట్రార్లు ప్రయత్నాలు చేస్తున్నారు. అనంతపురం రూరల్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న శ్రీరాములు జూన్ 30న పదవీ విరమణ పొందారు. తాత్కాలికంగా ఇన్‌చార్జ్ బాధ్యతలను అక్కడే సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న టి.జి.రెడ్డికి అప్పగించారు. అయితే ఆ సీనియర్ అసిస్టెంట్ సబ్ రిజిస్ట్రార్ (ఎఫ్ఏసీ) బాధ్యతలు కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. అయితే ఆయన పట్ల ఆ శాఖ జిల్లా ఉన్నతాధికారులు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది. అయినా ఆయన ప్రయత్నాలు చేస్తున్నారు. అంతే కాకుండా హిందూపురంలో పనిచేస్తున్న సబ్ రిజిస్ట్రార్ రాజశేఖర్ కూడా ప్రయత్నాలు చేస్తున్నారని తెలిసింది. ఆయనది కర్నూల్ జిల్లా సొంతూరు కావడంతో రాకపోకలకు దగ్గరగా ఉంటుందని, గతంలో కూడా ఆ పోస్టు ప్రయత్నాలు చేశారని, ప్రస్తుతం ఆ ప్రయత్నాలు ముమ్మరం చేశారని తెలిసింది. అంతే కాకుండా ఐజి కార్యాలయానికి బదిలీ అయ్యి జాయిన్ కాకుండా సెలవులో ఉన్న సబ్ రిజిస్ట్రార్ శిరీష కూడా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అలాగే రాయచోటిలో పనిచేస్తున్న సబ్ రిజిస్ట్రార్ అబ్దుల్ సత్తార్ కూడా ప్రయత్నాలు చేస్తున్నారని ఆ శాఖలో చర్చ జరుగుతుంది. ఇలా అనంతపురం రూరల్ సబ్ రిజిస్ట్రార్ పోస్టు కోసం ఒక సీనియర్ అసిస్టెంట్, ముగ్గురు సబ్ రిజిస్ట్రార్లు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఆ పోస్టు ఎవరికి ఇస్తారన్నది వేచి చూడాల్సిందే.

## 7వ తేదీన పామిడిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**

**అనంతపురం కలెక్టరేట్, జూలై 5 ప్రభాతవార్త**

ఈ నెల 7వ తేదీ సోమవారం పామిడిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని పామిడి మండల కేంద్రంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు.

## భవన నిర్మాణ అనుమతుల ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలి

**- జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ**




కార్యక్రమంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

**అనంతపురం కలెక్టరేట్, జులై 5 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో శనివారం అహుడా పరిధిలోని అనంతపురము రూరల్ మరియు బుక్కరాయసముద్రం మండల పంచాయితీ కార్యదర్శులు, ఇఒపిఆర్డీలు, డిఎల్‌పిఓలతో పంచాయితీల పరిధిలో ఆన్‌లైన్ విధానంలో భవన నిర్మాణ అనుమతులు మరియు అనధికారిక లే అవుట్లపై చర్యలు అనే అంశంపై జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అహుడా పరిధిలోని గ్రామ పంచాయితీల్లో భవన నిర్మాణ అనుమతుల ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగవంతంగా చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం యుడిఏల సహకారముతో ఆధునిక టెక్నాలజీ ఆధారంగా జూలై 2023 నుండి ఆన్‌లైన్ సర్వీసు ప్రవేశపెట్టిందన్నారు. అన్ని గ్రామ పంచాయితీల్లో ఆన్‌లైన్ వ్యవస్థ వున్నప్పటికీ కొందరు పంచాయతీ కార్యదర్శులు, ఇప్పటికీ ఆఫ్‌లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తున్నారని, అవి చట్టరీత్యా నేరమని అటువంటి అనుమతులు చెల్లవని తెలియచేశారు. కొందరు పంచాయతీ కార్యదర్శులు ఐఆర్ఎస్ 2020 స్కీమ్ నందు అప్రూవ్ కాబడిన ఐపిఎల్‌పి లే అవుట్లలోని ప్లాట్లలో భవన నిర్మాణ అనుమతులు పొందడం ఇబ్బందికరంగా వుందని, దీనిని వెంటనే పరిష్కరించాలని వైస్ చైర్‌పర్సన్‌ను కోరారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ 2020 స్కీమ్‌లో అప్రూవ్ కాబడిన ఐపిఎల్ఆర్ లే అవుట్లలోని ప్లాట్లలో భవన నిర్మాణ అనుమతులు పొందేవిధంగా వచ్చేవారంలో ఆన్ లైన్ వ్యవస్థను అప్ డేట్ చేస్తామని తెలియచేశారు. వైస్‌చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.యం.యస్.నెం.3 2025 జనవరి 9వ తేదీన ఆంధ్రప్రదేశ్ భూ అభివృద్ధి (లేఔట్, సబ్ డివిజన్) నిబంధనలు, 2017 సవరణలు జారీచేశారని తెలియచేశారు. ఇందులో భాగంగా గతంలో నిర్దేశించిన 12 మీటర్లు (40 అడుగులు) కనీస లేఅవుట్ రోడ్డు వెడల్పు నిబంధనను సరళీకృతం చేస్తూ 9 మీటర్లు (30 అడుగులు) కు కుదించడమైనదన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని అహుడాలో లెఔట్ అనుమతులు పొందాలన్నారు. లేఔట్ నిభందనలు సరళికృతం అయినప్పటికీ, అనధికారిక లేఅవుట్లు వేయుచూ ప్రజలను మభ్యపెడుతూ ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్న రియల్టర్లు మరియు భూ యజమానులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో అహుడా సెక్రటరీ జి.రామక్రిష్ణారెడ్డి, ప్లానింగ్ ఆఫీసర్ కె.యం.డి.ఇషాక్, అహుడా ప్లానింగ్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, ఇఒపిఆర్డీలు, డిఎల్‌పిఒలు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్**




ధర్నాలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

**శింగనమల, జులై 5 ప్రభాతవార్త**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్ సర్దుబాటు చార్జీలతో 15,485 కోట్ల భారం ప్రజలపై మోపిందని, అంతేకాక గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించేందుకు మోడీ ప్రభుత్వ విధానాలను తీసుకొస్తోందని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ పేర్కొన్నారు. వెంటనే పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉప సంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం మండల విద్యుత్ కార్యాలయం వద్ద సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో చంద్రబాబునాయుడు ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్ చార్జీల పెంపును తీవ్రంగా వ్యతిరేకించారని, అయితే నేడు తాను చేస్తుంది కూడా బాదుడే బాదుడు అనే కార్యక్రమం అన్నారు. అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఇప్పుడు ఎన్నికల హామీలను తుంగలో తొక్కుతున్నారన్నారు. ఇప్పటికైనా అధానితో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార ్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్, సహాయ కార్యదర్శి చేనేత మధు, చికెన్ బాషా, భయన్న, నారప్ప, రామసుబ్బారెడడ్డి, బండి వెంకటరాముడు, శీనా, ఆ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జీ తెలుగు సరికొత్త ధారావాహిక ఆటో విజయశాంతి జులై 7న ప్రారంభం..

**- సోమవారం నుంచి శుక్రవారం వరకు రాత్రి 9:30 గంటలకు!**

**అనంతపురం, జులై 5 ప్రభాతవార్త బ్యూరో**

ఆసక్తికరమైన మలుపులు, అదిరిపోయే ట్విస్టతో సాగే సీరియళ్లను అందిస్తున్న జీ తెలుగు మరో ఆసక్తికరమైన అంశంతో సాగే సీరియల్‌ను అందించేందుకు సిద్ధమైంది.

కుటుంబ బాధ్యతలు, ప్రేమ, త్యాగం వంటి భావోద్వేగాలతో అల్లుకున్న కథతో రూపొందుతున్న ఆటో విజయశాంతి జులై 7న ప్రారంభం కానుంది. సోమవారం నుంచి శుక్రవారం వరకు రాత్రి 9:30 గంటలకు, మీ జీ తెలుగులో! ఆటో విజయశాంతి సీరియల్ కథ కుటుంబ బాధ్యతలు, బంధాల చుట్టూ అల్లుకున్న కథతో రూపొందుతోంది. చెల్లెళ్లను ప్రేమగా పెంచుకునే రజినీకాంత్(అలీ రెజా) ఓ ప్రమాదంలో చనిపోవడంతో కథ మొదలవుతుంది. అన్న బాధ్యతలను నెరవేర్చేందుకు ఆటో డ్రైవర్‌గా మారుతుంది విజయశాంతి(వర్షిణి). అన్న చావుకి కారణమైన వాళ్లపై పగ సాధించాలనుకుంటుంది దుర్గ(సాంద్ర). అనుకోకుండా విజయశాంతి జీవితంలోకి వస్తాడు చిరంజీవి(స్వామి). తల్లిని కోల్పోయి, తండ్రి ప్రేమకు నోచుకోని చిరంజీవి, విజయశాంతి మనసు ఎలా గెలుస్తాడు? తన అన్న చావుకి ప్రతీకారం తీర్చుకునేందుకు దుర్గ ఏం చేయబోతోంది? అనే విషయాలు తెలుసుకోవాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే ఆటో విజయశాంతి సీరియల్‌ని తప్పకుండా చూడండి. ఈ ధారావాహికలో స్వామి, వర్షిణి ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, అలీ రెజా, సాంద్ర, సంధ్య, రాజేష్, నిహాల్, మహర్షి రాఘవ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

## శ్రీ చైతన్య లో క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా

**అనంతపురం న్యూటౌన్, జులై 5 ప్రభాతవార్త**

స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల శ్రీ చైతన్య రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణంలో క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏజీఎం సుబ్బారెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి, విద్యార్థులను ఉద్దేశించి చెట్లే జగతికి మూలాధారం చెట్లే మన మనుగడకు ఆధారంగా చెట్లు లేనిదే బతుకు లేదు అని తెలుపుతూ వాతావరణం సమతుల్యంగా ఉండటానికి ప్రతి ఒక్కరూ తప్పక చెట్లను నాటాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సుబ్బారెడ్డి గారు పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటారు. నాటడమే కాకుండా నాటిన ప్రతి మొక్క ప్రాధాన్యత వివరిస్తూ నాటడం చిన్నారులకు అమితాశక్తిని కలిగించింది. నాటిన మొక్కలు భవిష్యత్తులో బంధువుగా మారి మనందరిని అక్కున చేర్చుకుంటాయని తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమంలో పాఠశాల ఆవరణమంతా హరితమయం అయింది. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సమీనా ఖాన్ గారు, కోఆర్డినేటర్ రాధాకృష్ణ, డీన్ సత్యనారాయణ సి బ్యాచ్ ఇంచార్జ్ చంద్రమోహన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి మాతకు విశేష పూజలు

అమరాపురం జూలై 5 ప్రభాతవార్త



పూజలో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం నాయకులు దృశ్యం

మండల కేంద్రం లోని పురాతన కాలం నాటి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు ఆషాడ మాసం సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలను ఆర్యవైశ్య మహిళా మాతలచే వైభవంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమం నందు ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ గుప్తా, అశోక్ కుమార్, రామనాథ్, వాదిరాజు, శ్రీధర్,వినథ్, ఎం.డి. మంజునాథ్, శివరం నాగరాజ్, రాజు, విష్ణు, రఘు ,రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రత్నశ్రీ చంద్రశేఖర్ గుప్తా తమ కుటుంబ సభ్యులతో పాల్గొని అమ్మవారికి విశేష పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ అర్చకులు హరీష్ బట్టర్ చే అమ్మవారికి అభిషేకం అర్చనలు విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు

## కెంకెర గ్రామంలో చెత్త సేకరణ కార్యక్రమం



చెత్త సేకరిస్తున్న దృశ్యం

అమరాపురం జూలై 5 ప్రభాతవార్త

మండల పరిధిలోని హేమావతి గ్రామపంచాయతీ సచివాలయం2పరిధి లోని కెంకెరగ్రామంలో శనివారం ఇంటింటినుండి చెత్త సేకరణ కార్యక్రమాన్ని గ్రామ కార్యదర్శి నరేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రీన్ అంబాసిడర్ లతో కలిసి చెత్త సేకరణ చేస్తున్న కార్యక్రమాన్ని ఎంపీడీవో రామారావు, ఈఓఆర్డి సుధాకర్లు పరిశీలించారు. ప్రజలకు ఐవిఆర్ఎస్ ఫోన్‌కాల్స్‌ల గురించి గ్రామ కార్యదర్శి నరేష్ బాబు సమక్షంలో అవగాహన కల్పించారు. ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్త సేకరణ చేసే విధానంతో పాటు ఇంటి పరిసరాలతో పాటు గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని దీని ద్వారా రోగాల రహిత గ్రామంగా ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు.

## ప్రశాంత వాతావరణంలో మొహరం వేడుకలు జరుపుకోండి

బత్తలపల్లి, జూలై 5 ప్రభాతవార్త



గ్రామస్తులను హెచ్చరిస్తున్న ఎస్ఐ సోమశేఖర్, ఏఎస్ఐ సోమశేఖరమూర్తి

హిందూ, ముస్లిం సోదరులు ఐక్యంగా జరుపుకునే మొహరం వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్, ఎస్ఐ సోమశేఖర్ సూచించారు. శనివారం మండలంలోని గంటాపురం, పోట్ల మర్రి, వేల్పుమడుగు, రాఘువంపల్లి, ఈదుల ముష్టూరు, లింగారెడ్డిపల్లి, సంజీవపురం. వెంకటగారిపల్లి, మాల్యవంతం, అనంతసాగరం గ్రామాలతో పాటు పలు గ్రామాలలో పర్యటించి గ్రామపెద్దలకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో వేడుకలను జరుపుకోవాలని, ఎలాంటి గొడవలు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం మత్తులో ఇరువర్గాలు గొడవలకు దిగినా సహించమన్నారు. ఏ చిన్న గొడవ జరిగినా తమ దృష్టికి తీసుకురావాలని, గొడవలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డీజేలకు. డ్రమ్స్ వంటి వాటికి అనుమతులు లేవన్నారు అదివారం రాత్రి జరిగే పెద్ద సరిగెత్తు కార్యక్రమాలను, సోమవారం జరిగే భేరి, మంగళవారం జరిగే జలిది కార్యక్రమాన్ని పురస్కరించుకొని గ్రామాలలో మద్యం అమ్మకాలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చినా రకిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సామరస్యంగా మొహరం వేడుకలను జరుపుకోవాలన్నారు పోలీసులు ఆదేశాలను పెడచెవినపెడితే తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

## బొలెరో ద్విచక్రవాహనం ఢీ కొని ఇద్దరు మృతి

బత్తలపల్లి, జూలై 5 ప్రభాతవార్త





మృతి చెందిన ఓబిలేసు, సదాశివ

జాతీయ రహదారిపై బత్తలపల్లి బైపాస్ రోడ్డులోని వేల్పుమడుగు క్రాస్ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గంటాపురం గ్రామానికి చెందిన ఓబిలేసు(38) ద్విచక్రవాహనంలో బత్తలపల్లి నుంచి స్వగ్రామానికి వెలుతున్నాడు. ఇదే సమయంలో బత్తలపల్లి పీర్ల గంటాపురం గ్రామంలో పర్యటించనున్న నేపథ్యంలో గుమ్మల్లకుంట గ్రామానికి చెందిన సదాశివ (32) గంటాపురంగ్రామానికి వెళ్లేందుకు వేచిఉండగా జైక్వైఅతడిని ఎక్కించుకున్నాడు. బత్తలపల్లి బైపాస్ వద్ద వేల్పుమడుగు రోడ్డు క్రాస్ చేస్తున్న సమయంలో అనంతపురం నుంచి తమిళనాడుకు జీవాలతో వెలుతున్న బొలెరోవాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంలో వెలుతున్న వారు ఇరువురూ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్, ఏఎస్ఐ సోమశేఖర మూర్తి సంఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను హైవే అంబులెన్స్లో ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న గంటాపురం గ్రామస్తులు, మృతుల బంధువులు సంఘటనాస్థలానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. వారి రోదనలతో మారు మోగింది. ఓబిలేసుకు భార్య రమణమ్మతో పాటు ఇద్దరు కుమారులు, సదాశివకు భార్య శివకాంతతో పాటు ఒక కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఎంపీడీవోకు ఘన సన్మానం

అగళి జూలై 5 ప్రభాతవార్త



ఎంపీడీవోను సన్మానిస్తున్న కార్యదర్శులు

అగళి ఎంపీడీవో గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ ను మండలంలోని పంచాయతీ కార్యదర్శులు రంగనాథ్ ఫణి తదితరులు ఎంపీడీవోను ఘనంగా సన్మానించారు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని సేవలందిస్తానని ఎంపీడీవో ఈ సందర్భంగా తెలిపారు.

## వైభవంగా శ్రీవారి పల్లకీ ఉత్సవం

ఉరవకొండ, జూలై 5 ప్రభాతవార్త



లక్ష్మీనరసింహస్వామి పల్లకీ ఉత్సవం దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం ఆషాడ శుద్ధ దశమి శనివారం సాయంత్రం లక్ష్మీనరసింహుని పల్లకి ఉత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు పర్యవేక్షణలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి గా ప్రధానాలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై దుకాణాలు ట్రాఫిక్‌కు ఇబ్బందులు

వజ్రకరూరు జూలై 5 ప్రభాతవార్త



రహదారిపై నిలిచిపోయిన వాహనాలు

వజ్రకరూరు పామిడి ప్రధాన రహదారిలోని మహాత్మా గాంధీ సర్కిల్లో రహదారి పైనే వ్యాపారస్తులు దుకాణాలను నిర్వహిస్తుండటం, ద్విచక్ర వాహనాలను ఇష్టానుసారంగా రహదారులపైనే నిలిపివేస్తున్నడంతోఅటు వాహనదారులు ఇటు ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు పక్కకు వెళ్ళడానికి స్థలము లేకపోవడంతో ట్రాఫిక్ ఏర్పడి వాహనాలు రాకపోకలు సాగించడానికి నిరీక్షించాల్సి వస్తోంది. వీటికి తోడు ప్రజలు గుంపులుగుంపులుగా రోడ్లమీదనే ఉంటుదంతోరాకపోకలు సాగించడానికి ఇబ్బందికరంగాఉంది. మహిళలపరిస్థితి వర్ణణాతీతం.ఇంకా జరుగుతున్న పోలీసులు కానీ, పంచాయతీ అధికారులు కానీ పరిస్థితితులను చక్కదిద్దే ప్రయత్నం చేయడం లేదు. ఉన్నతాధికారులైన స్పందించి ట్రాఫిక్ ను నియంత్రించి రాకపోకలు సాగించడానికి వాహనదారులకు, మహిళలకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

## 33 కెవి విద్యుత్తు లైన్ ఏర్పాటును మార్చండి

అమరాపురం జూలై 5 ప్రభాతవార్త



రోడ్డు ప్రక్కలో ఏర్పాటు చేస్తున్న విద్యుత్ స్తంభాల దృశ్యం

అమరాపురం ఆదర్శ పాఠశాల సమీపంలో ఉన్న 133 కెవి విద్యుత్ స్టేషన్ నుండి వలస 33 కెవి సబ్ స్టేషన్ వరకు కేంద్ర ప్రభుత్వ నిధులతో ప్రత్యమ్నాయ విద్యుత్తు లైన్ ఏర్పాటుకు నిధులు మంజూరు అయినాయి. అయితే ఇందిరమ్మ కాలనీలోని సిరా రోడ్డు ఇండ్ల మధ్యలోనే 33 కెవి లైన్ ఏర్పాటుకు సంబంధిత కాంట్రాక్టర్ పనులను ప్రారంభించారు. ప్రస్తుతం సిరా అమరాపురం ప్రధాన రహదారి గుండా తహసిల్దార్ కార్యాలయం వరకు రోడ్డు ప్రక్కనే 33 కెవి విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేయడానికి అక్కడక్కడ విద్యుత్ సంపాదన వేయడం జరిగింది. భవిష్యత్తులో ప్రస్తుతమున్న డబల్ రోడ్డును ఫోర్ లైన్ రోడ్డుగా మార్చే అవకాశాలు ఉన్నందున విద్యుత్తు అధికారులు తక్షణం ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యామ్నాయ మార్గం ద్వారా విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేయాలని యువకులు పేర్కొన్నారు. అధికారులు పరిశీలించేవరకు పనులను నిలిపివేయడం జరిగిందని పేర్కొన్నారు. విద్యుత్తు ఏఈ సిద్దేశ్వర మాట్లాడుతూ వలస సబ్ స్టేషన్ కు ఏర్పాటు చేస్తున్న 33 కెవి విద్యుత్ లైన్ ఏర్పాటును ఇందిరమ్మ కాలనీ వద్ద వచ్చి పరిశీలిస్తామని తెలిపారు

## విద్యుత్ ప్రమాదంలో దున్నపోతు మృతి

అమరాపురం జూలై 5 ప్రభాతవార్త



మృతిచెందిన దున్నపోతు దృశ్యం

మండల పరిధిలో కెంకెర గ్రామంలో ఎస్సీ కాలనీ వద్ద విద్యుత్ స్తంభానికి ఏర్పాటు చేసిన స్టేట్ ద్వారా విద్యుత్ సప్లై కావడంతో స్టే వైర్ తాకిన దున్నపోతు మృతి చెందినట్లు గ్రామ ప్రజలు పేర్కొన్నారు. గ్రామదేవత కరీయమ్మ దేవికి దున్నపోతును వదిలినట్లు గ్రామ ప్రజలు పేర్కొన్నారు. విద్యుత్ స్టే వైరు ద్వారా విద్యుత్ సప్లైతో మృతి చెందిన దున్నపోతు గ్రామ దేవతకు వదిలినట్లు గ్రామ ప్రజలు తెలిపారు. విద్యుత్ స్టే వైర్ ను విద్యుత్ అధికారులు విద్యుత్తు సప్లై లేకుండా చూడాలని అదే ప్రాంతంలో పాఠశాల పిల్లలు ఆటలాడుతుంటారని అధికారులు అప్రమత్తమై తగు చర్యలు తీసుకోవాలని రాజగోపాల్ మరియు గ్రామ ప్రజలు ఎస్సీ కాలనీ వాసులు కోరారు. దీనిపై స్పందించిన విద్యుత్ సిద్దేశ్వర తక్షణం విద్యుత్ స్టే వైర్ ను తమ సిబ్బందితో మరమ్మతు చేయడం జరిగిందన్నారు. దున్నపోతు స్టే వైర్ ను తన శరీరంతో గోకడంతో రెండు వైర్లు అటాచ్ కావడంతో ఇలా జరిగి ఉండవచ్చు అని పేర్కొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మొక్కలు పంపిణీ

### -నాటి సంరక్షించాలన్న జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్



ప్రభుత్వ జూనియర్ కళశాల ప్రిన్సిపాల్ ఎం.కృష్ణమూర్తి, అధ్యాపకులకు మొక్కలను అందిస్తున్న జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్

ఉరవకొండ, జూలై 5 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్, బాలికల జూనియర్ కళాశాలలకు జై కిసాన్ ఫౌండేషన్ తరపున సంస్థ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ కానుగ, ఉసిరి, సీతాఫలం తదితర 330 మొక్కలను పంపిణీ చేశారు. వర్షాకాలంలో మొక్కలునాటితే అవి బాగా ఎదుగుతాయన్న ఉద్దేశంతో శనివారం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కృష్ణమూర్తి, సిరికల్చర్ డిపార్ట్‌మెంట్ హెడ్ కె.వి.ప్రసాద్‌రెడ్డికు 180 మొక్కలు, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షాషావలి, అధ్యాపకురాలు పద్మజకు 150 మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా నాగమల్లి ఓబులేష్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటి అవి పెరిగి పెద్దవయ్యేలా సంరక్షించాలన్నారు. మొక్కలు నాటడంవల్ల అవి పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతాయన్నారు. గాలిని శుభ్రపర్చి, నీటిని సంరక్షిస్తాయని, వణ్యప్రాణులకు ఆవాసాన్ని కల్పిస్తాయని ఇళ్ళు, పరిసరాలను చల్లబరుస్తాయని వివరించారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించి సహకరించండి

### -మంత్రి పయ్యావుల కేశవ్‌ను విన్నవించిన భగీరథ ఉప్పర సంఘం

ఉరవకొండ, జూలై 5 ప్రభాతవార్త



మంత్రిను శాలువాకప్పి పూలమాలతో సన్మానిస్తున్న భగీరథ ఉప్పర సంఘం పెద్దలు

ఉరవకొండ పట్టణంలో ఉప్పర కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవడానికి తగిన స్థలాన్ని కేటాయించి సహకరించాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసన సభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు భగీరథ ఉప్పర (సగర) సంఘం విన్నవించింది. జిల్లా కేంద్రం అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం మంత్రిను కలిసిన భగీరథ ఉప్పర (సగర) సంఘం బాధ్యులు మంత్రి పయ్యావుల కేశవ్‌కు శాలువాకప్పి పూలమాలతో సన్మానించి ఈమేరకు వినతి పత్రం అందజేశారు. ఉరవకొండ పట్టణంలో ఉప్పర కుల ప్రజలు భగీరథ జయంతిను జరుపుకోవడానికి విగ్రహం, స్థలం లేదన్నారు. అనువైన స్థలాన్ని కేటాయించి నిర్మాణానికి ప్రభుత్వ పరంగా సహకారం అందిస్తే అక్కడ కమ్యూనిటీ హాల్ నిర్మించుకొని వివాహాది శుభకార్యాలు, భగీరథ జయంతి కార్యక్రమాలు నిర్వహించుకుంటామని కోరారు. ఈ కార్యక్రమంలో భగీరథ ఉప్పర (సగర) సంఘం అధ్యక్షులు ధనుంజయ, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి రాజేష్, సహాయ కార్యదర్శి విజయచంద్ర, కోశాధికారి ఎర్రిస్వామి, పాలకవర్గ సభ్యులు ఎర్రిస్వామి, భాస్కర్, శివశంకర్, శివశంకర్, బాలక్రిష్ణ, వీరేష్, రాము, రవిశంకర్, రాము, బాలక్రిష్ణ, మంజునాథ్, వెంకటేశులు, రాము లక్ష్మన్న, చిదానంద, శివయ్య, కాశీవిశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పి4 పై సమీక్ష సమావేశం

అగళి, జూలై 5 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

అగళి కార్యాలయంలో పి4 పై సమీక్ష సమావేశాన్ని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి సూర్యనారాయణ రెడ్డి సమీక్ష జరిపారు సమావేశంలో నిరుపేదలను పైకి తేవడానికి ఏ విధమైన కార్యాచరణ చేయాలని సూచించారు ఈ సమీక్ష సమావేశంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## "బెస్ట్" యూనివర్సిటీలో...."బెస్ట్"గా గురువందన 2025 అవార్డుల వేడుకలు

### - ముఖ్యఅతిథిగా విద్యావేత్త, రచయిత, డాక్టర్ జయరాంశెట్టి హాజరు

గోరంట్ల, జూలై 5 ప్రభాతవార్త



సమావేశంలో అవార్డులు పొందిన గురువులు



ముఖ్య అతిథుల చేతుల మీదుగా అవార్డులు అందచేస్తున్న దృశ్యం

గోరంట్ల మండలం లోని బిఐఎస్‌టి ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయం, సన్‌స్టోన్ తో కలిసి గురువందన అవార్డుల ప్రదానోత్సవ 2025 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశిష్ట విద్యావేత్త, రచయిత డాక్టర్ ఎన్.జయరాం శెట్టి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన జ్ఞానం యొక్క ప్రకాశాన్ని సూచిస్తూ దీపం వెలిగించి, స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య ఉన్న పవిత్ర బంధాన్ని డాక్టర్ జయరాంశెట్టి చక్కగా వివరించారు, విద్యార్థుల భవిష్యత్తును రూపొందించడంలో దాని ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. బోధనా రంగంలో విశేష విజయాలు సాధించిన ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులను వైస్ ఛాన్సలర్ అనురాధ సత్కరించారు. అవార్డు విజేతలను ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ జైప్రకాష్, ఇంటర్నేషనల్ అఫైర్స్ డైరెక్టర్ నితిన్ సోమాన్ని, కాసర్ డీన్ డాక్టర్ రాంగోపాల్ మోపురి ముఖ్య అతిథులుగా హాజరై సత్కరిస్తారు. బిఐఎస్‌టి ఇన్నోవేషన్ యూనివర్సిటీ యాజమాన్యం విద్యా నైపుణ్యాన్ని గుర్తించి బహుమతులు అందించడంలో అసాధారణమైన కృషి చేసినందుకు ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ వేడుక ముగిసింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

గుంతకల్లు, జూలై 5 ప్రభాతవార్త





కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

ఈనెల 9న దేశవ్యాప్తంగా తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో సమ్మెకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ల రద్దు, పనిగంటలకు తగ్గ వేతనం, అసంఘటిత కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ, పింఛన్‌మంజూరు తదితర డిమాండ్లతో సమ్మెను తలపెట్టినట్లు పేర్కొన్నారు. కార్మికులు వేలాదిగా తరలివచ్చి సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఆ సంఘం పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, కమిటీ సభ్యులు నారాయణ, బాష, విశ్వనాథ్, ఉషకేసరి పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 253 కేసులు పరిష్కారం

గుత్తి, జూలై 5 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 253 కేసులు పరిష్కారమయ్యాయి. ఈ సందర్భంగా బాధితులకు 1.40 కోట్ల రూపాయల మేర పరిహారం ఇప్పించారు. అదనపు జిల్లా కోర్టులో 45 కేసులు, సివిల్ కోర్టులో 54, జెఎఫ్‌సిఎం కోర్టులో 154 కేసులు పరిష్కారమయ్యాయి. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి సాధుబాబు, సీనియర్ సివిల్ జడ్జి కాశీనాథచారి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



లోక్ అదాలత్ నిర్వహిస్తున్న దృశ్యం

## మండలంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి పయ్యావుల కేశవ్



నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్

విడపనకల్లు , జూలై 05 ప్రభాత వార్త :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ శనివారం విడపనకల్లు మండలంలో పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే



తాగునీటి పైప్‌లైన్ ద్వారా నీటి సరఫరాను ప్రారంభిస్తున్న మంత్రి

లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమాలు మౌలిక సదుపాయాల కల్పనకు దోహదపడతాయి. గడేకల్లు గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని మంత్రి పయ్యావుల కేశవ్ గారు లాంఛనంగా ప్రారంభించారు. ఈఉపకేంద్రం ఏర్పాటుతో ఈప్రాంతానికి నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందని, తద్వారా వ్యవసాయ, వాణిజ్య కార్యకలాపాలకు గణనీయమైన ఊతం లభిస్తుందని అధికారులు తెలిపారు. అదేవిధంగా, గడేకల్లు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి పైప్‌లైన్ ద్వారా నీటి సరఫరాను కూడా మంత్రి ప్రారంభించారు. ఈ పథకం ద్వారా గ్రామస్తులకు శుద్ధి చేసిన, సురక్షితమైన తాగునీరు అందుబాటులోకి వస్తుందని, ఇది ప్రజారోగ్య పరిరక్షణకు అత్యంత ఆవశ్యకమని పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా, విడపనకల్లు నుండి ఆర్. కొట్టాల మీదుగా గడేకల్లు గ్రామం వరకు నిర్మించనున్న నూతన తారు రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ గారు భూమి పూజ చేసి, పనులను ప్రారంభించారు. ఈ రోడ్డు మార్గం పూర్తయితే, గ్రామీణ ప్రాంతాలమధ్య మెరుగైన రవాణాసౌకర్యాలు ఏర్పడి, ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిస్తుందని, ప్రయాణ సమయం తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఉరవకొండ నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు గణనీయంగా మెరుగుపడతాయని, స్థానిక ప్రజల దశాబ్దాల కలలు నెరవేరాయని ఈ సందర్భంగా మంత్రి తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి చేరిన వైసీపీ సర్పంచ్

శెట్టూరు. జూలై 05. ప్రభాతవార్త.



పసుపు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే



తెలుగుదేశం పార్టీలోకి చేరిన వైఎస్ఆర్సిపి సర్పంచ్. అనుచరులు

పంచాయతీ అభివృద్ధి పథంలో నడుపుదాం.. ఎమ్మెల్యే అమిలినేని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి పంచాయతీకి నిధులు మంజూరు చేయడమే కాకుండా అభివృద్ధి కూడా చేస్తోందని మన కళ్యాణదుర్గం ప్రాంతంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అన్ని విధాలుగా పార్టీలకు అతీతంగా అభివృద్ధి చెస్తున్నారని అందుకే తాము వైసీపీ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నామన్నారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదికలో కళ్యాణదుర్గంశాసనసభ్యులు అమిలినేనిసురేంద్రబాబు సమక్షంలో ఆయన చేతులు మీదుగా పసుపు కండువా వేయించుకుని తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న శెట్టూరు మండలం ములకలేడు సర్పంచ్ లక్ష్మీదేవి, భర్త నాగరాజు, ఎన్ తిప్పేస్వామి, రాజు, బాబు, రంగయ్యపాల్యం మారుతి, విజయ్ కుమార్, కవితమ్మ, రామక్క, గౌరమ్మలు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా సర్పంచులను అప్పుల పాలు చేశారని, సర్పంచులు కేవలం బొమ్మలుగా మాత్రమే మిగిలిపోయారాని గ్రామాలను అస్తవ్యస్తంగా మార్చారని, కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చినవెంటనే పంచాయతీలకు పునర్జీవం పోశారని కళ్యాణదుర్గం ప్రాంతంలో కూడా పంచాయతీల అభివృద్ధిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు టీఆర్ తిప్పేస్వామి, ఎంపీటీసీ లింగప్ప, మాజీ వైస్ ఎంపీపీ బొమ్మయ్య, డీడీ మూర్తి, నరసింహమూర్తి, మాజీ జడ్పీటీసీ గురుప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి రామరాజు, సర్పంచ్ కుమార్, మార్కెట్ యార్డు డైరెక్టర్ పాలబండ్ల హనుమంత రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నగేష్ యాదవ్, రుద్రముని, గోవిందప్ప, సుబ్బరాయుడు, వీరన్న, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతి నిలయంలో ప్రారంభమైన ఆషాడ ఏకాదశి వేడుకలు..

### సాయి సన్నిధికి చేరిన దిండియాత్ర భక్తులు

పుట్టపర్తి రూరల్ జూలై 05 ప్రభాతవార్త :

ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంత నిలయంలో ఆషాడ ఏకాదశి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు మహారాష్ట్ర గోవా మరియు పూణే నుండి 2000 మంది భక్తులకు పైగా ధర్మవరం నుండి పుట్టపర్తికి పాదయాత్రగా తరలివచ్చారు. ఈ వేడుకలలో మహారాష్ట్ర యువత పాండురంగ విట్టల వేషధారణలో, వారి సాంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలు నిర్వహించారు. పుట్టపర్తి విచ్చేసిన వారికి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, సేవా సంస్థల జాతీయ అధ్యక్షుడు నిమేష్ పాండ్య ప్రశాంతి నిలయంలో స్వాగతం పలికారు. సాయంత్రం ఆర్య అంబేద్కర్ బృందం సాయి కులం సభ మండపంలో సంగీత గాన కచేరి నిర్వహించారు. ఈ కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ వేడుకలలో వేలాదిమంది మహారాష్ట్ర పూణే భక్తులతో పాటు సత్యసాయి విద్యార్థులు సేవాదళ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రశాంతి నిలయానికి చేరుకున్న మహారాష్ట్ర భక్తులు



పల్లకిని మోస్తున్న ఆర్జే రత్నాకర్

## టీడీపీలో చేరిన వైసీపీ సర్పంచ్

కళ్యాణదుర్గం టౌన్, జూలై 05, ప్రభాతవార్త


పార్టీ కండువా కప్పి టిడిపిలో ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం ప్రజా వేదికలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో శెట్టూరు మండలం ములకలేడు సర్పంచ్ లక్ష్మీదేవి, భర్త నాగరాజు తో పాటు పలువురు శనివారం టీడీపీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్ర బాబు వారికి పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వ పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు టీఆర్ తిప్పేస్వామి, ఎంపీటీసీ లింగప్ప, మాజీ వైస్ ఎంపీపీ బొమ్మయ్య, డీడీ మూర్తి, నరసింహమూర్తి, మాజీ జడ్పీటీసీ గురుప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి రామరాజు, సర్పంచ్ కుమార్, మార్కెట్ యార్డు డైరెక్టర్ పాలబండ్ల హనుమంత రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నగేష్ యాదవ్, రుద్రముని, గోవిందప్ప, సుబ్బరాయుడు, వీరన్న, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు..

## జాతీయ లోక్ అదాలత్‌లో 221 కేసుల పరిష్కారం

-రూ.11.42 లక్షల సెటిల్‌మెంట్ మొత్తాలు, అపరాధ రుసం వసూలు


కక్షిదారులను విచారిస్తున్న జూనియర్ సివిల్ జడ్జీ డి.దుర్గాకళ్యాణి

ఉరవకొండ, జూలై 5 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని స్థానిక మున్సీఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో శనివారం జూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ డి.దుర్గా కళ్యాణి ఆధ్వర్యంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 221 కేసులు పరిష్కారంకాగా కక్షిదారులను నుండి 11,42,500 రూపాయలు సెటిల్‌మెంట్ మొత్తాలు, అపరాధ రుసం వసూళు చేయడం జరిగిందని కోర్టు వర్గాలు తెలిపాయి. లోక్ అదాలత్‌లో ఐపీసీ కేసులు 60, సీసీ ఐపీసీ కేసులు 5 పరిష్కారం కాగా 10,000 రూపాయలు, సివిల్ కేసు ఒకటి, బ్యాంకు పీఎల్‌సీ కేసులు 10 పరిష్కారం కాగా 5,20,000 రూపాయలు, ఎస్టీసీ కేసులు 144 పరిష్కారంకాగా 62,500 రూపాయలు, ఎంసీ కేసు ఒకటి పరిష్కారంకాగా 5,50,000 రూపాయలు మొత్తం వసూళు చేయడం జరిగిందని వివరించారు. ఈ లోక్ అదాలత్‌లో ఏపీపీ హేమలత, బార్ ప్రసిడెంట్ మెంబర్లు నాగేంద్ర, శ్రీనివాసులు, రాజశేఖరప్రసాద్‌బాబు, రాంమోహన్, జయరాజ్, తుకారం, విజయ్‌కుమార్, నవీన్, దామోదర్, బ్యాంకు మేనేజర్లు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ సీనియర్ నాయకున్ని పరామర్శించిన మెట్టు


వైసిపి నాయకుడుని పరామర్శిస్తున్న మెట్టు గోవింద్ రెడ్డి

కనేకల్లు జూలై 05 ప్రభాతవార్త

కణేకల్ మండలం గరుడచేడు గ్రామం వైస్సార్సీపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్ రెడ్డి సతీమణి కొద్దీ రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలిసిందే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి శనివారం గ్రామానికి చేరుకొని, ఆలేరు రాజగోపాల్‌రెడ్డిని పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని, భార్య లేనిలోటును తట్టుకొనేశక్తి ఆదేవుడు మీకు ప్రసాదించాలని, మీఆరోగ్యంపట్ల తగు జాగ్రత్తలు, తీసుకోవాలని తెలియజేసిన రాయదుర్గం నియోజకవర్గం వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి రచ్చు మర్రి హళ్లి నాగరాజు వేమన్న మారెన్న నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి - ఏపీ రైతు సంఘం

కనేకల్లు జూలై 05 ప్రభాతవార్త


సమావేశంలో పాల్గొన్న మండల ఏపీ రైతు సంఘం సభ్యులు

జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని రైతు సంఘం సిఐటియు నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఏపీ రైతు సంఘం సిఐటియు సంఘాల సమావేశం శ్రీ చిక్కణ్యేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సమావేశం లో ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కె నాగరాజు రైతుసంఘం మండల అధ్యక్షులు జయచంద్రా రెడ్డి నాయకులు ఫక్రుద్దీన్ శర్మస్ మహబూబ్ భాషా రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రం బిజెపి ప్రభుత్వం మూడు వ్యవసాయ నల్లచట్టాల రద్దు సందర్భంలో మద్దతు ధరల చట్టం చేస్తామని హామీ ఇచ్చింది. రాతపూర్వకంగా ఇచ్చిన హామీని అమలు పరచకుండా రైతాంగానికి ద్రోహం చేసింది. రద్దు చేసిన చట్టాలనే మరొక రూపంలో అమలుకు పూనుకుంటున్నది. మద్దతు ధరల విధానం లేకుండా నేషనల్ ఫ్రేమ్ వర్క్ ఆన్ అగ్రికల్చర్ మార్కెటింగ్ పేరుతో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. దీని ప్రకారం మద్దతు ధరలు విధానం లేకపోగా, పంటలు కొనుగోలు వ్యవస్థ మొత్తం కార్పొరేట్ కంపెనీల వ్యాపారుల వశం అవుతుంది."డిజిటల్ అగ్రికల్చర్ మిషన్" "బహుళ సహకార సంస్థల చట్టం" పేరుతో మొత్తం రైతాంగాన్ని కార్పోరేట్ కంపెనీల హస్తగతం చేయడానికి విధానాలను రూపొందించింది. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ రద్దు చేసింది. ఈ అగ్రిమెంట్ వస్తే, ఇబ్బడిముబ్బడిగా విదేశాల నుండి దిగుమతులు వచ్చి, మన రైతాంగం పంటలు కొనేవారు లేక , వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు ఈ విధానాలను ప్రతిఘటించాల్సి ఉంది. పంటలకు సీ2+50 మద్దతు ధరల చట్టం, రుణ విమోచన చట్టం సాధించుకోవాల్సి ఉంది. రాష్ట్రంలో సారవంతమైన భూములను అదానీ సోలార్ కంపెనీల కోసం లక్షలాది ఎకరాలు రైతులనుండి బలవంతంగాలాక్కుంటుంది. పేదల కోసం వచ కాంట్రాక్ల మేలు భవనాలకు ఆహారభద. పై విధానాలకు వ్యతిరేకంగా దేశంలోని అన్ని కార్మిక సంఘాలు జూలై 9 సమ్మెకు పిలుపు ఇచ్చాయి. మూడు చట్టాల రద్దు కోసం జరిగిన పోరాటంలో కార్మిక వర్గం మనకు మద్దతు ఇచ్చింది. నేడు పారిశ్రామిక, వ్యవసాయ రంగాలు రెండింటిని కార్పొరేట్ కంపెనీల హస్తగతం చేయచూస్తుంది. జూలై 9న కార్మిక సమ్మెకు మద్దతుగా మండలాలలో, గ్రామాలలో రైతులను, కౌలు రైతులను, వ్యవసాయ కార్మికులను, వృత్తిదారులను సమీకరించి నిరసన, ప్రదర్శనలు, ధర్నాలు,సభలు నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చాలు పిలుపు ఇచ్చాయి. ఈ పిలుపును అనుసరించి , మండలం కేంద్రాలలో, నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జై చంద్ర రెడ్డి నాగరాజు పాల్గొన్నారు.

## పెన్నహోబిళ క్షేత్రంలో ప్లాస్టిక్ వాడకంపై పూర్తి నిషేదం

-పర్యావరణ పరిరక్షణకై నిర్ణయమన్న ఆలయ ఈవో సాకే రమేష్‌బాబు

ఉరవకొండ, జూలై 5 ప్రభాతవార్త


విలేఖరులతో మాట్లాడుతున్న ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు

లక్ష్మీనరసింహస్వామి కొలువైన మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిస్థాయిలో నిషేదించడం జరిగిందని ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు తెలిపారు. శనివారం ఆయన ఈ మేరకు వివరాలు వెల్లడించారు. శ్రీవారిని దర్శించుకోవడానికి ప్రతిరోజూ వేలాది మంది భక్తులు వచ్చే ప్రదేశం కనుక పర్యావరణ పరిరక్షణకుగాను ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, కూల్ డ్రింక్ షాపులు, కిరాణి దుకాణాలు తదితరులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఒకసారి వాడే ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు, స్పూన్లు, కవర్లను వినియోగించరాదన్నారు. భోజనం సరఫరా లేదా పార్సిల్ కోసం జూట్ బ్యాగ్స్, పేపర్ కవర్లు, స్టీల్, పేపర్ బాక్సులు వినియోగించాలన్నారు. హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, కూల్‌డ్రింక్ షాపులు, కిరాణి దుకాణాలవద్ద తప్పనిసరిగా డస్ట్‌బిన్లు ఏర్పాటుచేసుకోవాలన్నారు. వ్యాపారదుకాణాల్లో ఎటువంటి మత్తు పదార్థాలు, మత్తు పాణీయాలు (మద్యం) అమ్మకాలు చేయరాదని ఎవరైనా చేస్తే దుకాణ లైసెన్సును రద్దుచేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పర్యావరణ హితంకోసం తిరిగి వినియోగించదగిన వస్తువులను ప్రోత్సహించడం జరుగుతుందని ఈ చర్యలు భక్తుల రక్షణకు, పార్యవరణాన్ని శుభ్రంగా ఉండటానికేగాక మన భవిష్యత్తు తరాలకోసం అవసరమన్నారు. నిషేదాన్ని ఉల్లంఘించిన వారిపై దేవస్థానంద్వారా జరిమానా విధించడం జరుగుతుందని కనుక అందరూ నిర్ణయాన్ని గౌరవించి దేవస్థానం అభివృద్ధికి, పుణ్యక్షేత్ర పరిరక్షణకు సహకరించాలని ఈవో సాకే రమేష్‌బాబు కోరారు.

## పార్టీ సంస్థాగత ఎన్నికలపై సమావేశంన


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

చిలమత్తూరు. జూలై 5 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు, హిందూపురం శాసనసభ్యులు, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ సూచనల మేరకు పార్టీ సంస్థాగత ఎన్నికలపై మండల కేంద్రంలో శనివారం టిడిపి మండల కన్వీనర్ ఎగవింటి శ్రీనివాస్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కమిటీ అనుబంధ సంఘాలు సభ్యుల ఎన్నికపై పేర్లను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సమన్వయకర్త పావులూరు శ్రీనివాసరావు, సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా ఎస్.రవిభూషణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రంగారెడ్డి, వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ ఆనంద్, ఎస్‌సి కార్పోరేషన్ డైరెక్టర్ బేకరీగంగాధర్, సీనియర్‌నాయకులు లక్ష్మీనరసింహులు, గౌరీశంకర్, అంజనప్ప, లక్ష్మినారాయణయాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోపిదేవరపల్లిలో కార్డెన్‌సెర్చ్

లేపాక్షి, జూలై 5 ప్రభాతవార్త


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిఐ

మండలంలోని గోపిదేవరపల్లిలో హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్ నేతృత్వం లేపాక్షి ఎస్ఐ నరేం ద్ర ఆధ్వర్యంలో శనివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించా రు. ఈ సందర్భంగా అనుమానితుల ఇళ్లను సోదాలుచేశారు. గతంలో కర్ణాటక మద్యం అమ్ముతున్న వారి ఇళ్లను కూడా పరిశీలించారు. వారిని పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఘర్షణలకు దూరంగా వుండాలని సూచించారు. సాధ్యమైనంతవరకు సమస్యలను గ్రామ పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలన్నారు. అనుమానితులు గ్రామంలో సంచరిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాల పట్ల అప్రమత్తంగా వుండాలని వారు తెలియచేశారు.

## పార్టీ అభివృద్ధికి తోడ్పడే వారికే పార్టీ పదవులు


సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి కోఆర్డినేటర్ శ్రీనివాసరావు

లేపాక్షి, జులై 5 ప్రభాతవార్త

పార్టీ అభివృద్ధికి తోడ్పడే వారికే పార్టీ పదవులు దక్కుతాయని టిడిపి నాయకులు పేర్కొన్నారు. హిందూపురం శాసనసభ్యులు నందమూరి


సమావేశంలో పాల్గొన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

బాలకృష్ణ ఆదేశాల మేరకు లేపాక్షిలో తెలుగుదేశం పార్టీ పదవుల కోసం అభ్యర్థుల ఎంపిక కోసం స్థానిక ఆర్‌జెహెచ్ ఫంక్షన్‌హాల్‌లో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టిడిపి కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, లేపాక్షి మండల పరిశీలకులు పాండురంగప్పలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి సహకరించిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ పదవులు దక్కుతాయన్నారు. ఏ కార్యక్రమం జరిగినా మండల వ్యాప్తంగా వున్న నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలన్నారు. సమైక్యతతో వుంటూ మండలాభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ కమిటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఆశావాహులు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కమిటీని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసి ప్రకటించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మారుతిప్రసాద్, సూర్యప్రకాష్, సిరివరం కిష్టప్ప, రామాంజనమ్మ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాలక్క, మండల సమైక్య అధ్యక్షులు అరుణ, ప్రభాకర్‌రెడ్డి, రామచంద్రరెడ్డి, నాగలక్ష్మి, సిరివరం అనిల్, తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై సిపిఐ ధర్నా

గుత్తి, జూలై 5 ప్రభాతవార్త



సిపిఐ నాయకులు ధర్నా చేస్తున్న దృశ్యం

ప్రజలకు పెనుభారం మోపే రీతిన ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను విరమించు కోవాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక ట్రాన్స్ కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట సిపిఐ పార్టీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చార్జీలను పెంచమని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ప్రస్తుతం పెద్దఎత్తున అదనము చార్జీల పేరిట భారం మోపుతోందని ఆరోపించారు. అదేవిధంగా అదాని గ్రూప్‌తో చేసుకున్న ఒప్పందం రద్దు చేయాలని స్మార్ట్ మీటర్లను అమర్చరాదని వారు కోరారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామదాసు, రాజుయాదవ్, రమేష్‌బాబు, వెంకట నాయక్, మధుసూదన్‌రావు, వెంకటరాముడు, నరసింహయ్య, నజీర్, రామకృష్ణ, డానియల్, షఫీ, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## చిలమత్తూరు ఎంఇఒ-1గా నాగరాజు

చిలమత్తూరు, జూలై 5 ప్రభాతవార్త


బాధ్యతలు చేపట్టిన ఎంఇఒ-1 నాగరాజును సన్మానిస్తున్న దృశ్యం

చిలమత్తూరు మండల ఇన్‌చార్జ్ ఎంఇఒ-1గా నాగరాజు శనివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల జెఏసి నాయకులు, ఉపాధ్యాయులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంఇఒ-1 నాగరాజు మాట్లాడుతూ మండల విద్యా రంగాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ప్రతి ఉపాధ్యాయుడి సహకారం అవసరమని పేర్కొన్నారు. అనంతరం ఆయనను శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 సల్మాన్‌రాజ్, పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గత 6సంవత్సరాలుగా పేరుకు పోయిన సమస్యలను పరిష్కించండి -యూనియన్ నాయకులు

రాయదుర్గం జూలై 05 ప్రభాతవార్త

గత ఆరు సంవత్సరాలనుండి పేరుకు పోయిన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండు చేసింది శనివారం స్థానిక డిఫో వద్ద రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రెండవ రోజు అనగా గేట్ మీటింగ్ నిర్వహించారు ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా రీజనల్ నాయకులు పిఎస్ ఖాన్,కల్లప్ప, పి.ఎస్.ఏ.ఖాన్ లు పాల్గొని మాట్లాడారు ఆర్టీసీ నందు సమస్యలను వెంటనే తీర్చాలని ప్రభుత్వానికి యాజమాన్యానికి విన్నవించారు గత 6 సంవత్సరాల నుండి నిలిచిపోయిన ప్రొమోషన్స్‌ను కల్పించాలని పెండింగ్ బకాయిలను ఇవ్వాలని 2020, 2021 సంవత్సరాల అరియర్స్ ఇవ్వాలని .ఎలక్ట్రికల్ బస్సు లను ఆర్టీసీ వారే సొంతంగా కొనాలని పెండింగ్ డీ ఎ లను ఇవ్వాలని డబుల్ డ్యూటీ అమోంట్‌లను పెంచాలని, కేడర్ స్ట్రెంత్ లో ఉన్న ఇబ్బందులను తొలగించాలి డిమాండ్‌ల పైన గేట్ మీటింగ్ నందు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిపోయూనియన్ నాయకులు ఎస్ ఎస్ వలి, రామలింగ, శ్రీరాములు బీభాష, తిప్పరెడ్డి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓబులేశ్వరస్వామి కొండపై తొలిఏకాదశి ఉత్సవాలు ప్రారంభం

పుట్టపర్తి రూరల్ జులై 05 ప్రభాతవార్త :


ప్రత్యేక అలంకరణలో ఓబులేశ్వర స్వామి

పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లి వద్ద గల కొండపై వెలసిన ఓబులేశ్వరస్వామి ఉత్సవాలు నేటి నుండి ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు వాసుదేవరెడ్డి తెలిపారు. (ఆదివారము, సోమవారము) రెండు రోజులు ఆలయ కమిటీ ఆధ్వర్యములో ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, అశేష భక్తాదుల మధ్య నిర్వహించబడతాయని వారు పేర్కొన్నారు.కనుక యావన్మంది భక్తతాదులు స్వామివారి సన్నిధికి వచ్చి స్వామివారిని దర్శించుకొని తీర్థం ప్రసాదములు స్వీకరించి, స్వామి అనుగ్రహం పొందవలెనని ఆలయ కమిటీ కోరారు. సభ్యులు ఉత్సవాలకు వచ్చేభక్తులకు భోజన వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని, భక్తాదులు స్వామిని దర్శించుకుని, ఓబులేశ్వర స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఓబులేశ్వర స్వామి సేవా సమితి కార్యనిర్వాహక సభ్యులు సూర్యనారాయణ రెడ్డి, ఉమాపతి,ఆదినారాయణ, రంగారెడ్డి, శంకర్, రామచంద్రారెడ్డి, జయరామిరెడ్డి, జనార్దన్ రెడ్డి, చిన్నయ్య, జగదీష్ , తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా మండల కమిటీ ఎన్నిక

గుడిబండ జులై 05 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసమూర్తి

మండల కేంద్రంలో లాయర్ శివకుమార్ ఇంటి ఆవరణంలో ఇటీవల నియమితులైన మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఎన్నికను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి పాల్గొని మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ మండల కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.తదనంతరం నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు లక్ష్మీనరసప్ప, ప్రధానకార్యదర్శి శ్రీనాథ్ మూర్తి లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మాజీ మండల అధ్యక్షుడు మద్దనకుంటప్ప, కొంకల్లు క్రిష్ణమూర్తి,లాయర్ శివకుమార్,బూదిపల్లి జయరామ్, షబ్బీర్, పురుషోత్తం,క్రిష్టప్ప,భోజరాజు, జగదీష్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు దస్తగిరి, వన్నూరు స్వాముల జల్ది.

కనగానపల్లి జూలై 5 ప్రభాతవార్త


ముస్తాబైన దస్తగిరి స్వామి పీర్లు

మండల కేంద్రంలోని దస్తగిరి, ఒన్నూరు స్వాముల మొహరం సందర్భంగా ఆలయాలు విద్యుత్ కాంతులతో కళకళలాడుతోంది .నేడు ఆదివారం పానకాలు సోమవారం స్వామివారి జలధి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇప్పటికే భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడం జరుగుతోంది. ఆలయ కమిటీ వారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేశారు.

## కలుషిత నీటి సరఫరాకు కమీషనరే బాధ్యత వహించాలి

-వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శిస్తున్న నైరుతిరెడ్డి

గుంతకల్లు, జూలై 5 ప్రభాతవార్త

పట్టణంలోని తిలక్‌నగర్‌లో కలుషిత నీరు కారణంగా 10 మంది అస్వస్థతకు గురయ్యారని అందుకు మున్సిపల్ కమీషనర్ నిర్లక్ష్యమే కారణమని వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు, మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ నైరుతిరెడ్డి అన్నారు. శనివారం కలుషిత నీటి కారణంగా అస్వస్థతకు గురై ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆమె పరామర్శించారు. అనంతరం నైరుతిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశాల్లో ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ప్రధానంగా కమీషనర్ నయీమ్‌అహమ్మద్ బాధ్యతలు తీసుకున్న తర్వాత సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను ఒక్క రోజు కూడా పరిశీలించిన పాపాన పోలేదని ధ్వజమెత్తారు. నీళ్లు వదిలిన ప్రతిసారి ఇదే సమస్య తలెత్తుతుందన్నారు. చిన్నపిల్లల దగ్గర నుండి పెద్దవాళ్లు దాకా వాంతులు, విరేచనాలు, కడుపునొప్పితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఘటనకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

## వైభవంగా శ్రీ జగన్నాథ రథయాత్ర

హిందూపురం జులై 5 ప్రభాతవార్త


రథోత్సవం దృశ్యం

బెంగళూరు ఇస్కాన్ హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో వైభవంగా శ్రీ జగన్నాథ రథయాత్ర జరిగింది. పట్టణంలోని గుడ్డం సమీపంలో కృష్ణ టెంపుల్ నిర్మించాలని నిర్ణయించిన ప్రదేశం నుంచి సాయంత్రం రథయాత్ర ప్రారంభమైంది. బలరామ, సుభద్ర దేవి,


హాజరైన నాయకులు

శ్రీకృష్ణుడు రథం పై కన్నుల పండువగా కొలువు దీరారు. బైపాస్ రోడ్డు, గుర్నాథ్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, మెయిన్ బజార్, పొట్టి శ్రీరాములు సర్కిల్ మీదుగా వాల్మీకి సత్రం వరకు రథయాత్ర కొనసాగింది. దారి పొడవున భక్తులు పూజలు నిర్వహించారు. అనంతరం వాల్మీకి సత్రంలో శ్రీకృష్ణ లీలలు సంబంధించి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి ప్రసాద వితరణ చేశారు. వేడుకల్లో నిర్వాహకులు రిటైర్డ్ డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి, చారుకీర్తి, బిజెపి నాయకులు సురువు రామాంజనేయులు, రమేష్ రెడ్డి, వైసీపీ నాయకులు కొండూరు వేణుగోపాల్ రెడ్డి, హనుమంత రెడ్డి, జనసేన నిమ్మకాయల రాము, టిడిపి చంద్రమోహన్ యాదవ్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఐ మహిళా కార్యదర్శికి పరామర్శ

గుత్తి, జూలై 5 ప్రభాతవార్త


సిపిఐ మహిళా కార్యదర్శిని పరామర్శిస్తున్న దృశ్యం

గుంతకల్లు నియోజకవర్గం సిపిఐ పార్టీ అనుబంధ సంఘం ఏపి మహిళా సమైక్య నియోజకవర్గ కార్యదర్శి ముహముదాను శనివారం ఆ పార్టీ నాయకులు పరామర్శించారు. ఆమె ఇటీవల బళ్లారి వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, మండల కార్యదర్శి రాందాస్, నజీర్, మహబూబ్‌బీలు పరామర్శించారు. ఆమె త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

## ఎంఆర్‌పిఎస్ నూతన కార్యవర్గం ఏర్పాటు

గుత్తి, జూలై 5 ప్రభాతవార్త


దండోరా నాయకులు సమావేశమైన దృశ్యం

గుత్తి మండల ఎంఆర్‌పిఎస్ నూతన అధ్యక్షునిగా రాజు, ప్రధాన కార్యదర్శిగా సునీల్ ఎంపిక య్యారు. శనివారం జిల్లా ఇన్‌చార్జ్ వారగోపాల్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా గౌరవ అధ్యక్షుడిగా ఓబులేసు, ఉపాధ్యక్షుడిగా రూపేష్, కార్యదర్శిగా రవీంద్ర, నాగేంద్రబాబు, అధికార ప్రతినిధిగా సూర్యనారాయణలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఈరన్న, నాగేంద్ర, నగదానిసత్య, ఓబులేసు, చలపతి, వీరాంజనేయులు, రామాంజనేయులు, పాల్గొన్నారు.

## టిడిపి బూత్ ఇంచార్జ్ కు ఆర్థిక సాయం

పరిగి జూలై 05 ప్రభాతవార్త


బాధితునికి నగదు అందజేస్తున్న టిడిపి నాయకులు

పరిగి మండల కేంద్రం తెలుగుదేశం పార్టీ బూత్ ఇంచార్జ్ నారాయణస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. నారాయణస్వామి వైద్య ఖర్చుల నిమిత్తం బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశాల మేరకు శనివారం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మారుతి, తదితరులు బాధితునికి 50వేల రూపాయల నగదు అందజేశారు. అదేవిధంగా పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

